


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శుక్రవారం,
జనవరి 10, 2025

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-



## పంచాయతీ ఉద్యోగులకు
# ప్రతినెలా జీతాలు

ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా చెల్లించండి

ఇబ్బంది రాకుండా గ్రీన్ చానల్ ద్వారా ఇవ్వండి

ఉపాధి బిల్లులు సకాలంలో కూలీలకు అందాలి

పంచాయతీరాజ్ సమీక్షలో సీఎం రేవంత్ ఆదేశం

హైదరాబాద్: రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న ఉద్యోగుల జీతాలను ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో ఇకపై నెలనెలా చెల్లించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. రాష్ట్రంలోని గ్రామ పంచాయతీల్లో 92,351 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. వీరికి ప్రతినెలా రూ.116 కోట్లు జీతాలుగా చెల్లించాల్సి ఉంది. ఈ జీతాల చెల్లింపులో ఆలస్యం జరగకుండా స్పష్టమైన విధానం అనుసరించాలని పంచాయతీరాజ్, ఆర్థిక శాఖ అధికారులను సీఎం ఆదేశించారు. గ్రీన్ చానల్ ద్వారా వీరికి జీతాలు చెల్లించాలని సూచించారు. గురువారం ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు.

### కేంద్రం నుంచి నిధులు రాబట్టాలి

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద కూలీలకు ఇచ్చే బిల్లులను సకాలంలో చెల్లించాలని సీఎం ఆదేశించారు. గతేడాది ఏప్రిల్ నుంచి దాదాపు 1.26 లక్షల ఉపాధి పనులు జరిగాయని.. వీటికి సంబంధించిన మొత్తం బిల్లులను త్వరగా చెల్లించాలని అధికారులకు సూచించారు. కేంద్రం నుంచి పంచాయతీలకు

(మిగతా 2వ పేజీలో)

## రేవంత్.. నీలా లుచ్చా పనులు చేయలే!

రాష్ట్రాన్ని ప్రపంచ పటంలో నిలిపేందుకు పనిచేశాం

ఈ రేసు కేసులో అడగడానికి ఏసీబీ వద్ద ఏమీలేదు!

నన్ను ప్రశ్నించేందుకు వారే ఇబ్బందిపడ్డారు: కేటీఆర్



హైదరాబాద్, జనవరి 9 : ఫార్ములా–ఈ కారు రేసు వ్యవహారంలో తనను ప్రశ్నించడానికి ఏసీబీ అధికారుల వద్ద ప్రశ్నలేమీ లేవని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. తెలంగాణ బ్రాండ్‌ను ప్రపంచవ్యాప్తం చేసేందుకే ఫార్ములా–ఈ రేసింగ్ నిర్వహించామని, మరోసారి నిర్వహించేందుకు అడ్వాన్స్ చెల్లించామని చెప్పారు. ఇందులో అవినీతి, అక్రమం ఏమీ జరగలేదని స్పష్టం చేశారు. గురువారం ఏసీబీ విచారణకు హాజరైన అనంతరం పార్టీ శ్రేణులతో ఊరేగింపుగా తెలంగాణ భవన్‌కు చేరుకున్న ఆయన.. నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి

(మిగతా 2వ పేజీలో)



# మేడిగడ్డలో ‘డిజైన్’ లోపాలే!

బరాజ్ డిజైన్లలో ఎనర్జీ డిస్సిపేషన్‌ను పరిగణనలోకి తీసుకోలేదు

ఐఐటీ-రూర్కీ ఆధ్వర్యంలో నిర్వహించి మోడల్ స్టడీలో నిర్ధారణ

ఎన్డీఎస్ఏ నిపుణుల కమిటీకి నివేదికపంపిన నీటిపారుదలశాఖ




## బెనిఫిట్‌షో అవసరమేముందో చెప్పండి

సినిమా టికెట్ల ధరల పెంపుపై హైకోర్టు అసహనం..

అలా మెమోలు ఎందుకు ఇస్తున్నారని ప్రశ్న

వేకువజాము, అర్ధరాత్రి అనుమతులు ఇస్తారా?

ప్రజల భద్రతపై ఆలోచించాలి కదా అని వ్యాఖ్య

'గేమ్‌ఛేంజర్' టికెట్ల ధర పెంపుపై పిటిషన్

నేడు విచారణ చేపడతామన్న జస్టిస్ బి.విజయసేన్‌రెడ్డి



## ‘స్వలింగ వివాహాల’పై
# తీర్పు సరైనదే: సుప్రీం

## నిధుల మళ్లింపుపైనే ఈడీ దృష్టి

ఎనిమిది గంటలపాటు కొనసాగిన అర్వింద్‌కుమార్ విచారణ



హైదరాబాద్: ఫార్ములా – ఈ కారు రేసు కేసు దర్యాప్తులో భాగంగా సీనియర్ ఐఏఎస్ అధికారి అర్వింద్‌కుమార్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు సుదీర్ఘంగా విచారించారు. బ్రిటన్ కంపెనీకి హెచ్‌ఎండీఏ నుంచి నిధు ల మళ్లింపుపైనే ప్రధానంగా అర్వింద్‌కుమార్‌ను ఈడీ ప్రశ్నించినట్టు తెలిసింది. ఏసీబీ అధికారులు ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్న అంశాలు, హెచ్‌ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్‌రెడ్డి విచారణ సందర్భంగా సేకరించిన అంశాల ఆధారంగా అర్వింద్‌కుమార్‌ను ఈడీ అధికారు లు ప్రశ్నించారు. ఈడీ సమన్ల మేరకు గురువారం ఉదయం 11.15 గంటలకు ఆయన బషీర్‌బాగ్‌లోని ఈడీ కార్యాలయానికి వచ్చారు. అప్పటి నుంచి రాత్రి 7.30 గంటల వరకు దాదాపు 8 గంటల పాటు ఈడీ అధికారులు ఆయనను (మిగతా 2వ పేజీలో)



# రోజంతా ఉత్కంఠ!

తెలంగాణ భవన్‌కు పెద్దసంఖ్యలో తరలివచ్చిన బీఆర్ఎస్ శ్రేణులు

హైదరాబాద్: ఫార్ములా%–%ఈ రేస్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు ఏసీబీ విచారణకు హాజరు కావడం తీవ్ర ఉత్కంఠను రేపింది. ఆయన్ను అరెస్టు చేస్తారనే వార్తల నేపథ్యంలో..విచారణ అనంతరం ఆయన తిరిగి వచ్చేవరకు ఉత్కంఠ కొనసాగింది. ముఖ్య నేతలంతా పార్టీ కార్యాలయంలోనే ఉండి చర్చల్లో మునిగి తేలారు. గురువారం ఉదయం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున నందినగర్ నివాసానికి చేరుకున్నారు. ఉదయాన్నే కొద్దిసేపు గృహ నిర్బంధంలో ఉన్న మాజీ మంత్రి హరీశ్‌రావుతో పాటు ఎమ్మెల్సీ కవిత, పలువురు మాజీ మంత్రులు, పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ముఖ్య నేతలు కేటీఆర్‌ను కలిసి సంఘీభావం ప్రకటించారు. కేటీఆర్ ఏసీబీ కార్యాలయానికి వెళ్లిన తర్వాత నందినగర్ నుంచి హరీశ్‌రావు తెలంగాణ భవన్‌కు చేరుకున్నారు. సాయంత్రం కేటీఆర్ తిరిగి వచ్చేవరకు అక్కడే ఉన్న ఆయన.. పలువురు మాజీ మంత్రులు, సీనియర్ నేతలతో భేటీ అయ్యారు. పార్టీ నేతలు విడతల వారీగా మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ తీరును ఎండగట్టారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పార్టీ కార్యకర్తలు, నాయకుల రాకతో తెలంగాణ భవన్‌లో హడావుడి నెలకొంది. సాయంత్రం తెలంగాణ భవన్‌కు వచ్చిన కేటీఆర్‌కు భారీ సంఖ్యలో నాయకులు స్వాగతం పలికారు. గుమ్మడికాయతో దిష్టితీసి,

(మిగతా 2వ పేజీలో)

## రైతు భరోసాకు
# 8,400 కోట్లు

26 నుంచి పంపిణీ, అదే రోజు

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కూడా: భట్టి



మహబూబ్‌నగర్, జనవరి 9 : గణతంత్ర దినోత్సవం రోజు, జనవరి 26 నుంచి రాష్ట్రంలో అమలు చేయనున్న రైతు భరోసా పథకం కోసం రూ.8,400 కోట్లు సిద్ధం చేశామని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రకటించారు. వ్యవసాయ కూలీలకు ఏటా రూ.12 వేల చొప్పున అందజేసే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని కూడా జనవరి 26 నుంచే ప్రారంభిస్తామని తెలిపారు. ఏడాది పాలనలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత పార్టీ

(మిగతా 2వ పేజీలో)

# సంస్థాన్ నారాయణపురం మండల బిజెపి అధ్యక్షుడిగా రెండవసారి సుర్విరాజుగౌడ్ ఎన్నిక

## పార్టీకి చేసిన సేవలను గుర్తించి మరో అవకాశం కల్పించిన పార్టీ అధిష్టానం.!

## పార్టీకి సేవ చేస్తూ సామాజిక సేవలో కూడా పేరు తెచ్చుకున్న సుర్వి రాజు గౌడ్







యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : భారతీయ జనతా పార్టీ సంస్థాగత ఎన్నికలలో భాగంగా క్రియాశీల సభ్యులు మరియు బూత్ అధ్యక్షులందరి అభిప్రాయాలు స్వీకరించి సంస్థాన్ నారాయణపురం మండల అధ్యక్షునిగా అల్లందేవిచెర్వు గ్రామానికి చెందిన సుర్వి రాజుగౌడ్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ నియామకాలు తక్షణమే అమల్లోకి వస్తాయనీ రాష్ట్ర అధికార ప్రతినిధి నల్గొండ జిల్లా ఎన్నికల ఇన్చార్జ్ కట్టా సుధాకర్ రెడ్డి తెలియజేశారు,




### సుర్వి రాజు గౌడ్ పార్టీకి విధేయుడుగా హిందుత్వ వాదిగా తన ప్రస్థానం

1) భారతీయ జనతా పార్టీకి అంత్యోదయ సిద్ధాంతానికి ఆకర్షితుడై దేశం కోసం, ధర్మం కోసం 2013లో రాజకీయ ప్రస్థానం
2) 2016 నుండి 2019 వరకు బీజేవైఎం మండల అధ్యక్షుడిగా పార్టీకి సేవలు
3) 2019 నుండి 2024 వరకు బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధిగా పార్టీకి సేవలు
4) 2024 నుంచి 2025 లో సంస్థాన్ నారాయణపురం మండల అధ్యక్షుడిగా ఎన్నిక
5) అధ్యక్షుడిగా పార్టీకి చేసిన సేవలను గుర్తించి మరొకసారి మండల అధ్యక్షుడిగా అవకాశం కల్పించిన పార్టీ అధిష్టానం
6) పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడం కోసం, మండలంలోని ప్రతి బూత్ కి స్వయంగా వెళ్లి బూత్ కమిటీలు వేయడం, పార్టీ బలోపేతానికి కృషి
7) భారతీయ జనతా పార్టీ పిలుపును శిరసా వహిస్తూ కార్యకర్తలలో కదలిక తీసుకువస్తూ కార్యక్రమాలను విజయవంతం చేయడం తన నైజం
8) పార్టీ ఇచ్చిన పిలుపు కార్యక్రమాలతో పాటు మండలంలోని ప్రజా సమస్యలపై ఎప్పుడు ప్రజా క్షేత్రంలో ఉండడం
9) పార్టీకి సేవతోపాటు సామాజిక సేవలో అనేక కార్యక్రమాలు చేయడం
10) సొంత గ్రామంలో రైతుల కోసం సొంత ఖర్చులతో మోరీలు వేయించి, రోడ్లు వేయించడం
11) కరోనా కాలంలో గ్రామ ప్రజలకు తన సొంత నిధులతో మాస్కులు, శాంటేజర్లు,నిత్యవసర సరుకులు అందించడమే
12) వృద్ధులకు చేతి కర్రలు దుప్పట్లు వారికి సేవా కార్యక్రమాలు చేయడం
13) నారాయణపూర్ మండల లో ఇసుక రవాణా రంగం మీద ఆధారపడి జీవనోపాధి పొందేవారు ఎక్కువగా ఉన్నారు,వారితో పాటు రాష్ట్రస్థాయిలో లారీ యజమానుల, సమస్యలపై లారీ అసోసియేషన్ అధ్యక్షుడిగా వారి సమస్యలపై నిత్యం ఉద్యమాలు చేయడం వారి పరిష్కారానికి పాటుపడడం

భారతీయ జనతా పార్టీ నారాయణపూర్ మండల పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికైన సుర్వి రాజు గౌడ్ ఆధ్వర్యంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి విజయం సాధిస్తుందని పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు, రాజకీయ విశ్లేషకులు తెలియ పరుస్తున్నారు

# వాలీబాల్ టోర్నమెంట్‌ను విజయవంతం చేయాలి: శివరాత్రి కవిత విద్యాసాగర్

### గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసేందుకే క్రీడల లక్ష్యం!

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ఎస్ ఎన్ పి ఎల్ సీజన్ -2 వాలీబాల్ టోర్నమెంట్ పోస్టర్ ను ఆవిష్కరించారు. గుడిమల్కాపురం మాజీ ఎంపిటిసి, వాలీబాల్ టోర్నమెంట్ స్పాన్సర్ శివరాత్రి కవిత విద్యాసాగర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసేందుకే క్రీడలు నిర్వహిస్తున్నామని అన్నారు, యువత క్రీడల పై ఆసక్తిని పెంచుకోవాలని, క్రీడలతో స్నేహ సంబంధాలు మెరుగుపడతాయని, నారాయణపూర్ మండల యువత క్రీడలపై ఆసక్తి చూపేలా క్రీడా రంగాన్ని బలోపేతం చేస్తానని తెలిపారు ఈనెల 11వ తేదీ నుండి 13వ తేదీ వరకు వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని, మొదటి బహుమతి 20,016, రెండవ బహుమతి 15,016, మూడవ బహుమతి 5,016, మ్యాన్ ఆఫ్ ద సిరీస్ 2,016 అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు లారి బిక్షం, ఆర్గనైజర్లు సోమనబోయిన చంద్రశేఖర్, రాచకొండ గిరిబాబు, చిలువేరు శంకర్, కొప్పు రామకృష్ణ, శ్రీను, సండా శ్రీకాంత్, చిలువేరు మహిపాల్ పాల్గొన్నారు.



# రేవంత్.. నీలా లుచ్చా పనులు చేయలే!

మాట్లాడారు. "రేవంత్‌రెడ్డీ నీలాగా లుచ్చా పనులు మాకు రావు. మేం రూ.50 లక్షలతో దొరికిపోయిన దొంగలం కాదు. తెలంగాణ రాష్ట్రాన్ని, హైదరాబాద్‌ను ప్రపంచపటంలో నిలపాలన్నది కేసీఆర్ లక్ష్యం. అందుకోసమే పనిచేశాం. మాకు భయంలేదు. ఎన్నికేసులు పెట్టినా.. ప్రజలకోసం నిన్ను ప్రశ్నిస్తూనే ఉంటాం. ఎన్ని అక్రమ కేసులు పెట్టినా ప్రజా సంక్షేమం కోసం కేసీఆర్ సైనికుడిగా మాట్లాడతా" అని కేటీఆర్ స్పష్టం చేశారు. "ప్రపంచ దేశాలతో పోటీపడి ఫార్ములా-ఈ రేసు హైదరాబాద్‌కు తెచ్చా. నగర ప్రతిష్ఠ కోసం, తెలంగాణను ఎలక్ట్రిక్ వాహనాల తయారీ కేంద్రంగా మార్చాలన్న ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఏసీబీ అధికారులకు చెప్పా. నన్ను ప్రశ్నించడానికి వారే ఇబ్బందిపడ్డారు. ఏ అంశం లేకపోవడంతో ఆ ఫైల్ ఎక్కడకు వెళ్లింది? ఈ ఫైల్ ఎక్కడకు వెళ్లింది? అంటూ అడిగిన ప్రశ్నలనే అడిగారు. ఇక్కడి నుంచి పోయిన డబ్బులు ఫార్ములా-ఈ స3434ంస్థ వద్ద ఉన్నాయని చెప్పా. అలాంటప్పుడు కేసు ఎక్కడ ఉందని, అవినీతే లేనప్పుడు ఏసీబీ కేసు ఎందుకని అడిగా. మంత్రిగా ఈ నిర్ణయం తీసుకున్నానని చెప్పా. పదేళ్లు నిబద్ధతతో బాధ్యతలు నిర్వహించినట్లు స్పష్టం చేశా" అని చెప్పారు. ఇప్పటికి ఏసీబీ వద్ద ప్రశ్నలు లేవని, ఒకవేళ రేవంత్‌రెడ్డి రాసిచ్చి, మరోసారి విచారణకు రమ్మంటే తప్పకుండా వెళ్తానని తెలిపారు. తనకు న్యాయస్థానాలు, చట్టాలపై నమ్మకం ఉందని.. విచారణకు సహకరిస్తానని అన్నారు. ఇది ముమ్మాటికీ లొట్టపీసు కేసని.. ఆయనొక లొట్టపీసు ముఖ్యమంత్రేనని విమర్శించారు. 'పదవిలోకి వచ్చి ఏడాది గడిచినా నువ్వొక సీఎంవని ప్రజలెవరూ గుర్తించడం లేదు. తెలంగాణ పరిస్థితి కనకపు సింహాసనమున శునకమును కూర్చోబెట్టినట్లుగా ఉంది' అని విమర్శలు గుప్పించారు. తెలంగాణ భవన్‌కు రాకముందు ఏసీబీ కార్యాలయం బయట కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. కక్షపూరిత కేసు పెట్టించిన సీఎం రేవంత్‌రెడ్డి ఏసీబీకి కొన్ని ప్రశ్నలు రాసిచ్చారని ఆరోపించారు. అడిగేందుకు ఏమీ లేకపోవడంతో అధికారులు 4 ప్రశ్నలనే 40 రకాలుగా అడిగారన్నారు. అవినీతి ఎక్కడ జరిగిందో చెప్పాలని వారిని అడిగినట్లు కేటీఆర్ తెలిపారు. అధికారులు అడిగిన ప్రశ్నలన్నింటికీ సమాధానం ఇచ్చానన్నారు. 'మీరు నమోదు చేసింది చెత్త కేసు. ఇందులో విషయమే లేదు. ప్రభుత్వ ఒత్తిడితో మీరేం చేస్తున్నారో మీకే తెలియడం లేదు' అని అధికారులతో అన్నట్లు కేటీఆర్ చెప్పారు. మీడియాతో మాట్లాడుతుండగా పోలీసులు అభ్యంతరం చెప్పడంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.



### కేటీఆర్‌కు మద్దతుగా బీఆర్ఎస్ శ్రేణులు

కేటీఆర్‌కు మద్దతుగా బీఆర్ఎస్ శ్రేణులు గురువారం ఉదయం నుంచి నందినగర్‌లోని ఆయన నివాసానికి చేరుకున్నారు. ఎమ్మెల్సీ కవిత ఉదయాన్నే అక్కడికి చేరుకున్నారు. హరీశ్, ఇతర ముఖ్య నేతలు వచ్చి కేటీఆర్‌కు మద్దతు పలికారు. ఉదయం 9.50 గంటలకు కేటీఆర్ ఏసీబీ కార్యాలయానికి బయలుదేరి వెళ్లారు. సాయంత్రం ఇంటికి వచ్చిన కేటీఆర్‌కు కవిత హారతి ఇచ్చి ఆహ్వానం పలికారు.

### కేటీఆర్‌ను భుజాలపై మోసిన కౌశిక్‌రెడ్డి

ఏసీబీ కార్యాలయం నుంచి కేటీఆర్ బయటకు వచ్చాక.. బీఆర్ఎస్ శ్రేణులు అక్కడి నుంచి తెలంగాణ భవన్‌కు ఊరేగింపుగా బయలుదేరి వెళ్లాయి. ఆ సమయంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి కేటీఆర్‌ను భుజాలపై మోస్తూ.. 'సీఎం.. సీఎం' అంటూ నినాదాలు చేశారు.

## పంచాయతీ ఉద్యోగులకు ప్రతినెలా జీతాలు

విడుదలయ్యే నిధులు ఎప్పటికప్పుడు గ్రామాల అభివృద్ధికి కేటాయించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఉపాధి హామీ, ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన పథకాల ద్వారా కేంద్రం నుంచి రావాల్సిన నిధులను ఈ ఆర్థిక సంవత్సరం ముగిసేలోపు రాబట్టుకోవాలని అధికారులను అప్రమత్తం చేశారు. సమీక్షలో మంత్రులు సీతక్క, కొండా సురేఖ, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, మాజీ మంత్రి జానారెడ్డి, ప్రభుత్వ సలహాదారులు కె.కేశవరావు, వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## తిరుపతిలో టోకెన్లు ఇస్తున్నారని నాకు కూడా తెలియదు: సీఎం చంద్రబాబు

అరాచకాలు జరిగాయి. కానీ రాజకీయాలు మాట్లాడదలుచుకోలేదు. అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా తిరుమలకు వచ్చినప్పుడు నేను సామాన్య భక్తుడిగానే ఉంటా. వైకుంఠ ఏకాదశికి ఎన్ని టికెట్లు ఇవ్వాలనేదానిపై నిర్ణయం తీసుకుంటాం" అని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. "వెంకటేశ్వరుని సన్నిధిలో ఎలాంటి అపచారాలు జరగకూడదు. తిరుమల పవిత్రతను నిలబెట్టడం ఒక భక్తుడిగా, ముఖ్యమంత్రిగా నా బాధ్యత. ఈ దివ్యక్షేత్రం పవిత్రతను కాపాడేందుకు కొన్ని నిర్ణయాలు తీసుకున్నాము. మనం చేసిన పనుల వల్ల దేవుని పవిత్రత దెబ్బతినకూడదు. తెలిసి చేసినా తెలియక చేసినా తప్పు తప్పే. రాజకీయాలకు అతీతంగా కలియుగ దైవమైన వెంకటేశ్వరునికి సేవ చేస్తున్నామని ప్రతి ఒక్కరూ అనుకోవాలి. క్రిస్టియన్లు జెరూసలేం, ముస్లింలు మక్కాకు వెళ్తారు. హిందువులు తిరుమల కొండకు వస్తారు. జీవితంలో ఒక్కసారైనా వైకుంఠ ఏకాదశి నాడు శ్రీవారిని దర్శించుకోవాలని భక్తులు అనుకుంటారు. వైకుంఠ ఏకాదశి నాడు స్వామి దర్శనం చేసుకుంటే వైకుంఠానికి వెళ్తామని భక్తుల ప్రగాఢ నమ్మకం' అని సీఎం అన్నారు.

## నిధుల మళ్లింపుపైనే ఈడీ దృష్టి

ప్రశ్నించారు. హెచ్ఎండీఏకి చెందిన రూ.54.89 కోట్లను నిబంధనలకు విరుద్ధంగా బ్రిటన్‌కు చెందిన ఫార్ములా %-%ఈ ఆపరేషన్స్ (ఎఫ్ఈఓ) సంస్థకు ఎందుకు బదలాయించాల్సి వచ్చింది? హెచ్ఎండీఏ బోర్డు నిధుల ఖర్చు విషయంలో ఎలాంటి నిబంధనలు ఉంటాయి? ఫార్ములా%-%ఈ కారు రేసు సీజన్ 9,10 నిర్వహణ కోసం చేసుకున్న ఒప్పందాలు.. తదితర అంశాలపై విచారణ జరిపినట్లు తెలిసింది. ఇదిలా ఉండగా.. విధి నిర్వహణలో భాగంగానే తాను అంతా చేసినట్టు అర్వింద్‌కుమార్ సమాధానమిచ్చినట్టు తెలిసింది. అవసరం అయితే మరోమారు విచారణకు రావాల్సి ఉంటుందని ఈడీ అధికారులు అర్వింద్‌కుమార్‌కు సూచించినట్టు సమాచారం.

## రోజంతా ఉత్కంఠ!

మంగళ హారతులు ఇచ్చారు. తర్వాత నందినగర్ నివాసానికి చేరుకున్న కేటీఆర్‌కు సతీమణి శైలిమ, సోదరి కవిత తిలకం దిద్ది స్వాగతం పలికారు. ఇలావుండగా ఏసీబీ కార్యాలయానికి దారితీసే రహదారుల్లో 8 చోట్ల పోలీస్ పికెట్‌లు ఏర్పాటు చేశారు. సుమారుగా 400 మంది సిబ్బంది బందోబస్తులో పాల్గొన్నారు. మరోవైపు రెండురోజులుగా నందినగర్ నివాసంలోనే బస చేసిన కేటీఆర్.. న్యాయవాదులతో సంప్రదింపులు జరిపారు. హైకోర్టు, సుప్రీంకోర్టులో తన తరఫున వాదిస్తున్న వారితో ఏసీబీ, ఈడీ విచారణను ఎదుర్కోవాల్సిన తీరుపై చర్చించారు.

## రైతు భరోసాకు 8,400 కోట్లు

శ్రేణులదేనని అన్నారు. వనపర్తి జిల్లాలో గురువారం రెండు విద్యుత్ సబ్ స్టేషన్లను ప్రారంభించి మరో ఏడింటికి శంకుస్థాపన చేసిన భట్టి.. ఆ తర్వాత ముఖ్య కార్యకర్తలతో సమావేశమయ్యారు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడానికి ప్రభుత్వం రోజూ 18 గంటలపాటు పనిచేస్తోందని తెలిపారు. గత ప్రభుత్వం రూ. 7 లక్షల కోట్ల అప్పును ప్రజల నెత్తిన మోపిందని దుయ్యబట్టారు. ఇబ్బందులున్నా ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మూడు నెలల్లోనే రూ. 22 వేల కోట్ల రుణమాఫీ చేశామన్నారు.




## నారాయణపురం మండల బిజెపి శాఖ అధ్యక్షులుగా నాకు అవకాశం కల్పించిన పార్టీ అధిష్టానానికి ధన్యవాదాలు

### నారాయణపురం

### బిజెపి మండల అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి , (గణేష్ సాగర్) భారతీయ జనతా పార్టీ సంస్థాగత ఎన్నికల్లో భాగంగా క్రియాశీల సభ్యులు, మరియు బూత్ అధ్యక్షులు, అందరి అభిప్రాయాలు స్వీకరించి సంస్థాన్ నారాయణపురం మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ నా నియామకాలు తక్షణమే అమల్లోకి వస్తే అని రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లగొండ జిల్లా ఎన్నికల ఇన్చార్జి కట్ట సుధాకర్ రెడ్డి తెలియజేశారు నా ఎన్నికకు సహకరించిన, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరారెడ్డి ,నల్గొండ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి ,మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూదల బిక్షంగౌడ్ ,జిల్లా ఉపాధ్యక్షులు బచ్చనబోయిన దేవేందర్ యాదవ్, ఓ బి సి మోర్చా రాష్ట్ర కార్యదర్శి జక్కలి రాజు యాదవ్,జిల్లా నాయకులు భాస్కర నర్సింహా,వంగరి రఘు,జక్కర్తి బిక్షం ,సంగిశెట్టి లక్ష్మీనారాయణ, నందగిరి జగత్ కుమార్ గౌడ్ కి, వివిధ మోర్చాల నాయకులకు,పార్టీ సీనియర్ నాయకులకు,మండల అధ్యక్షుని ఎన్నికలలో భాగంగా జరిగినటువంటి అభిప్రాయ సేకరణలో తనకు మద్దతుగా నిలిచి అఖండ మెజారిటీనిచ్చిన పార్టీ క్రియాశీల సభ్యులకు,బూత్ అధ్యక్షులకు మరియు కార్యకర్తలందరికి పేరు పేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ సంస్థాన్ నారాయణపురం మండలం లోని 31 గ్రామాలలోని కార్యకర్తలందరిని కలుపుకొని వారి సహకారంతో పార్టీని మరింత బలోపేతం చేస్తానని,రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పని చేస్తానని అన్నారు




# కల్వకుర్తిలో తగ్గేదేలే.. అంటున్న బెల్ట్‌షాప్ ఓనర్లు

- నాయకుల అండతో బెల్ట్ షాపు దందా
- రోజుకో కొత్త బెల్ట్ దుకాణం
- ప్రతిచోట 2,3 బెల్ట్ షాపులు
- ప్రభుత్వ పాఠశాల, గ్రంథాలయం పక్కన బెల్ట్ షాప్
- నెలవారీగా మామూల మత్తులో అధికారులు..?

కల్వకుర్తి జనవరి 9 వార్త మిర్రర్ ప్రతినిధి:-రోజు రోజుకు బెల్టు దుకాణాలు పుట్టగొడుగుల పుట్టు కొస్తూ మద్యాన్ని విచ్చలవిడిగా విక్రయిస్తున్నారు. కొందరు నిబంధనలకు విరుద్ధంగా దర్జాగా కౌంటర్ పైనే వివిధ రకాల మద్యం సీసాలు పెట్టుకొని మద్యం బహిరంగంగానే అమ్మకాలు చేస్తున్నారు. ఇదంతా నాయకుల అండదండలతో షాపు యజ మానుల దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా మారింది. కల్వకుర్తి పట్టణంలో మద్యం ఏరులై పారుతున్న కనీసం అటువైపు ఎక్సైజ్ అధికారులు కన్నెత్తి కూడా చూడకుండా వ్యవహరిస్తున్నారని ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. ఈ దందా గల్లీకి 2,3 దుకాణాలు ఏర్పాటు కావడంతో కొంత యువత,మద్యం ప్రియులు ఉదయం టీ,కాఫీలకు బదులు మద్యం తాగుతూ గాయాల పాలవుతు న్నారు. ఒకపక్క ప్రభుత్వాలు "యువత దేశానికి పట్టు కొమ్మలు"అని చెపుతున్నప్పటికీ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కల్వకుర్తిలోని బహిరంగ ప్రదేశాలలో చౌరస్తా,బస్టాండు, ఆటో స్టాండ్, మార్కెట్,వంటి ప్రధాన ఏరియా సమీపంలో దుకాణాలు ఏర్పాటు చేసి మరి ముఖ్యంగా గ్రంథాలయం, ప్రభుత్వ పాఠశాల పక్కన మద్యం అమ్మకాలు చేస్తున్నారు.ఇలా ఏర్పాటు చేసిన బెల్ట్ షాపుల వల్ల మహిళలు, విద్యార్థులు, ప్రయాణికులకు రోడ్ల పై కి రావాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

### అక్రమంగా సిట్టింగులు ఏర్పాటు..

బెల్ట్ షాపుల్లో సెట్టింగ్ ఏర్పాట్లు చేస్తున్నా అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదు.బెల్ట్ షాపుల మధ్య పోటీ పెరగడంతో కస్టమర్లను ఆకర్షించే0దుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తూ బార్ అండ్ రెస్టారెంట్ మాదిరిగా బెల్ట్ షాపుల్లో ఆహార పదార్థాలను అందుబాటులో ఉంచుతున్నారు.

### పచ్చని సంసారంలో మద్యం చిచ్చు

మద్యం పచ్చని సంసారంలో చిచ్చు పెడుతోంది. పట్టణాలు గ్రామాలు అనే తేడా లేకుండా బెల్ట్ షాపులు పుట్టగొడుగుల వేలుస్తున్నాయి. దీంతో సామాన్యులు పొద్దంతా పనిచేసే సంపాదించిన సొమ్మును మద్యానికి వెచ్చిస్తూ కుటుంబాలను వీధిన పడేస్తున్నారు. పట్టణం, గ్రామాలల్లో బెల్ట్ షాపుల దందా మూడు బాటిళ్లు..ఆరు గ్లాసులు గా తయారైంది. మద్యానికి బానిసలైన కొందరు ఏ పని చేయకుండా ఉదయాన్నే బెల్ట్ షాపులకు చేరుకొని ఉద్దెర పెట్టి అప్పుల పాలవుతున్నారు. గ్రామాలలో కిరాణం పేరుతో బెల్ట్ షాపులు నిర్వహిస్తుండడంతో యువత మద్యానికి బానిసై అనారోగ్యానికి గురై,పెడదార పడుతున్నారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదంతా జరుగుతున్న ఎక్సైజ్ అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడం పై పలు అనుమానాలకు దారితీస్తున్నాయని ప్రజలలో గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి బెల్ట్ షాపులపై చర్యలు తీసుకుంటారు లేదో వేచి చూద్దాం...

# నేరేడుగొమ్ము మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

## శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ రఘువీర్ రెడ్డి,ఎమ్మెల్యే బాలు నాయక్








నేరేడుగొమ్ము జనవరి 09 వార్త మిర్రర్ : నేరేడుగొమ్ము మండలంలోని తిమ్మాపురం నుండి శాకవెల్లి వరకు రోడ్డు నిర్మాణ పనులకు, మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం శంకుస్థాపన పనులకు, రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి తో కలిసి పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. ఈ సందర్భంగా దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ ప్రతి గ్రామానికి,తండాకు సీసీ%డ% బీటీ రోడ్డు వేయడమే తమ లక్ష్యమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తుందని దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ పేర్కొన్నారు. గ్రామాల్లోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించడానికి ఉప కేంద్రాలను నిర్మిస్తామన్నారు. కార్పొరేట్ ఆసుపత్రులకి ధీటుగా ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేస్తున్నానమని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ అన్ని రంగాలలో అభివృద్ధే లక్ష్యంగా దూసుకుపోతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్య రంగానికి కోట్ల రూపాయల నిధులను కేటాయించి ప్రజల ఆరోగ్య పరిరక్షణకు పెద్దపీట వేస్తుందన్నారు. ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం పనులను నాణ్యతా ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి అన్నారు.ప్రభుత్వం కల్పిస్తున్న వైద్య సేవలను గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అధికారులు కార్యాలయాల్లో కూర్చోకుండా క్షేత్రస్థాయిలో రోడ్లను పరిశీలించి,తమకు నివేదిక ఇస్తే నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేద్దామని అధికారులకు సూచించారు. అధికారులు, ప్రజలు సహకరిస్తే మరింత ఉత్సాహంగా పనిచేస్తామన్నారు. దేశం మొత్తంలో తెలంగాణ వైపే చూసే విధంగా అభివృద్ధి చేసి చూపిస్తామని అన్నారు. కాంగ్రెస్‌కు ఓటు వేసి మోసపోయామని ప్రజలు అనుకుంటున్నట్టు ఇటీవల కేటీఆర్ అనడం సిగ్గుచేటని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల వెంకటయ్య గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు కృష్ణయ్య, పీఏసీఎస్ చైర్మన్ కొండ్ర శ్రీశైలం యాదవ్, డాక్టర్ వేణుధర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి కోతి యుగంధర్ రెడ్డి ,సీనియర్ నాయకులు పాప నాయక్, సురేందర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ,జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్,మాజి ఎంపీటీసీలు వెంకటయ్య, తిమ్మాపురం కాంగ్రెస్ నాయకులు ఇప్ప బసవ రెడ్డి, బైరెడ్డి కొండల్ రెడ్డి, నీలం ఆంజనేయులు, కుంభం రామకృష్ణ, కుంభం నిరంజన్, కుప్పల నిరంజన్ రెడ్డి రవి, శేఖర్, అయుమ్, పాషా, పంబాల ముత్యం, మాజి సర్పంచులు,ప్రజా ప్రతినిధులు , వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు,యువ నాయకులు బాబు రామ్ నాయక్, సుభాష్ నాయక్, మకాట్ లాల్,రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి అక్రమాలకు కేరాఫ్ అడ్రస్ గా నల్లగొండ జిల్లా గిరిజన గురుకులాలు

## గిరిజన ఉన్నత అధికారి పై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్

## ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బుడిగె వెంకటేష్




దేవరకొండ జనవరి 09 వార్త మిర్రర్ : భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ దేవరకొండ మండల కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింద లి ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా సహాయ కార్యదర్శి బుడిగ వెంకటేష్ హాజరై మాట్లాడుతూ నల్లగొండ జిల్లా వ్యాప్తంగా గిరిజన గురుకులాలలో అక్రమంగా నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి ఏజెన్సీ గాని మరియు జిల్లా కలెక్టర్ పర్మిషన్ లేకుండా కనీసం గిరిజన గురుకుల కార్యదర్శి సమాచారం లేకుండా నల్గొండ జిల్లాలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగాల పేరు మీద అడ్డగోలుగా లక్షలాది రూపాయలు అమ్ముకోవడం జరుగుతుంది. దామచర్ల మండలం గిరిజన గురుకుల/పాఠశాల, కళాశాల లో ఇటీవల కాలంలో ల్యాబ్‌అసిస్టెంట్ పోస్టు కలక్టర్ , ఆర్ సి ఓ,అక్కడి ప్రిన్సిపాల్ కు ఇలాంటి సమాచారం ఇవ్వకుండా ఈ యొక్క పోస్ట్ ఇవ్వడం జరిగింది. ఈ ఒక పాఠశాలలో కళాశాల అప్ గ్రేడ్ అయి సుమారు నాలుగు సంవత్సరాలు అవుతున్న ఇప్పటివరకు కళాశాల జీవో లేదు.కానీ ప్రభుత్వ అనుమతి జీవొనే లేకుండా పత్రిక ప్రకటనలు లేకుండా శాంక్షన్ పోస్టు లేకుండా ఏ విధంగా ఉద్యోగం కల్పించారు.ఉన్నత స్థాయి అధికారులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.అదే స్కూల్ లో గత 4నెలలు గా పనిచేస్తున్నటువంటి ఏఎన్ఎం కు ఇప్పటివరకు జీతం లేదు. అదేవిధంగా ఇదే పాఠశాలలో ముగ్గురు ఔట్సోర్సింగ్ ఉద్యోగులను వర్కర్ గా నియమించడం జరిగింది. ఇటీవల కాలంలో అవంతిపురం గురుకుల పాఠశాలలో అటెండర్ పోస్ట్ కూడా నింపడం జరిగింది. నల్లగొండ జిల్లాలో ఇలా చెప్పుకుంటూ పోతే అడ్డగోలుగా అవుట్సోర్సింగ్ పోస్టులతో అనేక అవినీతి అక్రమాలకు పాల్పడుతూ ప్రభుత్వాన్ని గిరిజనగురుకులాల సొసైటీని రోడ్డుపాలు చేసిన రాష్ట్రస్థాయి ఉన్నతాధికారిపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని ఒక ప్రత్యేకమైన కమిటీ వేసి రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ఉద్యోగాల అవకతవకలపై తక్షణమే సమగ్ర విచారణ జరిపి వారిని వెంటనే సర్వీసు నుంచి రిమూవ్ చేయాలని,అదే విధంగా ల్యాబ్ అసిస్టెంట్ గా వచ్చినటువంటి వారిని వెంటనే తొలగించాలని లేనిచో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేయడం జరుగుతోంది.నల్గొండ జిల్లాలో గిరిజన గురుకులాల్లో గతం నుండి పనిచేస్తున్న వారికి జీతాలు ఇవ్వడం లేదు మరియు శాంక్షన్ ఇన్ పోస్టులు లేకుండా తాము ఆడిందే ఆట పాడిందే పాట అంటూ అడ్డగోలుగా వ్యవహరిస్తున్న గిరిజన ఉన్నతాధికారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తుంది. లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలకు పూనుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో మనోజ్, యశ్వంత్,ఆంజనేయులు,చరణ్, రఘురం తదితరులు పాల్గొన్నారు.

# బీజేపి తార్నాక డివిజన్ అధ్యక్షుడుగా బండారి ఉపేందర్ యాదవ్



సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 9 : తార్నాక డివిజన్ బీజేపి నూతన అధ్యక్షుడుగా లాలాపేట్ కు చెందిన సీనియర్ నాయకులు బండారి ఉపేందర్ యాదవ్ నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్ మాదవరం కాంతారావు నియామకపు పత్రాన్ని అందజేశారు. ఉపేందర్ యాదవ్ గతంలో తార్నాక డివిజన్ యువమోర్చ అధ్యక్షుడిగా ఇతర పదవుల్లో కొనసాగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను నియామకానికి కృషి చేసిన కేంద్ర మంత్రి, రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, మాజీ మేయర్ బండకార్తికరెడ్డి, సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షులు శ్యామ్ సుందర్ గౌడ్ తధితరులకు కృతజ్ఞతలన్నారు. పార్టీ బలోపేతానికి అందరితో కలిసి పనిచేస్తానని ఉపేందర్ యాదవ్ చెప్పారు.



# మండల పరిషత్ కార్యాలయం లో ముందస్తు సంక్రాతి వేడుకలు

## మహిళల్లో చైతన్యం నింపేందుకే ముగ్గుల పోటీలు: తహసిల్దార్ ఖయ్యూం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 9 : మహిళల్లో చైతన్యం నింపేందుకే ముగ్గుల పోటీలు నిర్వహించినట్లు తహసిల్దార్ ఖయ్యూం అన్నారు. గురువారం రాయికల్ మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని అంగన్వాడి, మహిళా సంఘ సభ్యులు, మహిళా పంచాయితీ కార్యదర్శులు, మహిళా కారోబార్లకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ ఖయ్యూం మాట్లాడుతూ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక మన పండుగలు అని అన్నారు. విద్యతోనే మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తారని విద్య కున్న ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం ముగ్గుల పోటీలో గెలుపొందిన విజేతలకు బహుమతులను పంపిణీ చేశారు. మండల పంచాయతీ అధికారి సుష్మ, డిప్యూటీ తాహసిల్దార్ గణేష్, ఏఈ ప్రసాద్, ఏపీఎం శ్రీనివాస్ చక్రవర్తి, ఏపిఓ దివ్య, సాంకేతిక సహాయకురాలు వీణ వాణి, పంచాయితీ కార్యదర్శులు, అంగన్వాడీ సిబ్బంది, మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైన కుమ్మరి పల్లి ప్రధానోపాధ్యాయుడు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 9 : జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని కుమ్మరి పల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కడకుంట్ల అభయ్ రాజ్ ఈ నెల 7 వ తేదీ నుంచి మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల లో జరుగుతున్న రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొని తక్కువ ఖర్చు మరియు ఖర్చు లేని బోధనోపకరణాలను రూపొందించిన సూపర్ సైన్స్ కిట్ ద్వారా విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం పెంపొందించేలా ప్రయోగాలు ప్రదర్శించగా ఈ నెల 21 నుండి పుదుచ్చేరిలో జరిగే దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా అభయ్ రాజ్ జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి చేతుల మీదుగా బహుమతి అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అభయ్ రాజ్ ను జిల్లా విద్యాశాఖాధికారి కె. రాము, జగిత్యాల జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్, మండల విద్యాశాఖాధికారి శ్రీపతి రాఘవులు తదితరులు అభినందించారు.

# బీజేపి మెట్టుగూడ డివిజన్ అధ్యక్షుడుగా కేశబోయిన ఆదర్శ్‌కుమార్



సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 9.. మెట్టుగూడ డివిజన్ బీజేపి నూతన అధ్యక్షుడుగా మెట్టుగూడ దూద్ బావి 8వ నెంబర్ గల్లీకి చెందిన సీనియర్ నాయకులు కేశ బోయిన ఆదర్శ్ కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్ మాదవరం కాంతారావు నియామకపు పత్రాన్ని అందజేశారు. ఆదర్శ్ కుమార్ ఓబీసీ డివిజన్ ప్రధాన కార్యదర్శిగా ఇతర పదవుల్లో కొనసాగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను నియామకానికి కృషి చేసిన కేంద్ర మంత్రి, రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షులు శ్యామ్ సుందర్ గౌడ్ తధితరులకు కృతజ్ఞతలన్నారు. పార్టీ బలోపేతానికి అందరితో కలిసి పనిచేస్తానని ఆదర్శ్ కుమార్ చెప్పారు.

# రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా శ్రీజ్యోతి భీమ్ భరత్

### ఉత్తర్వులు జారీ చేసిన ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ కమిటీ


ALL INDIA MAHILA CONGRESS

| | | | |
|---|---|---|---|
| 34. | Thatiparthi Shobha Rani | State Secretary | Jagtiyal |
| 35. | Sumalatha Cheruku | State Secretary | Siddipet |
| 36. | Janampeta Nagamani | State Secretary | Mahbubnagar |
| 37. | Manipelli Manjula | State Secretary | Karimnagar |
| 38. | Erravoju Samatha | State Secretary | Ranga Reddy |
| 39. | Daida Shailaja | State Secretary | Malkajgiri |
| 40. | [illegible] Srilatha Reddy | State Secretary | Jangaon |
| | District Presidents | | |
| 1 | [illegible] | District President | [illegible] |
| 2 | Thota Devi Prasanna | District President | Kothagudem |
| 3 | [illegible] | District President | Warangal |
| 4 | Rega Kalyani | District President | Mulugu |
| 5 | [illegible] | District President | Suryapet |
| 6 | M Laxmi | District President | Siddipet |
| 7 | Shrijyothi [illegible] | District President | Rangareddy |
| 8 | [illegible] | District President | Khammam |
| 9 | [illegible] | District President | Jangaon |
| 10 | [illegible] | District President | Warangal |
| 11 | Neelam Padma | District President | Yadadri Bhongir |
| 12 | [illegible] | District President | Jayashankar Bhupala Palli |
| 13 | [illegible] | District President | Medchal Malkajgiri |
| 14 | Gopagani Madhavi | District President | Nalgonda |
| 15 | Ch Bhavani | District President | Nirmal |
| 16 | P Kavitha | District President | Secunderabad |
| 17 | [illegible] | District President | Medak |

This is for Press Release. Please do the necessary announcements.



శంకర్‌పల్లి , జనవరి:09:(వార్త మిర్రర్) : రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా శ్రీజ్యోతి భీం భరత్ ఎన్నికయ్యారని పార్టీ జాతీయ కమిటీ ఢిల్లీ నుంచి గురువారం ప్రకటన విడుదల చేసింది. శ్రీజ్యోతి భీమ్ భరత్ ఇప్పటి వరకు జిల్లా ఉపాధ్యక్షురాలు పదవిలో ఉన్న ఆమె అనతి కాలం లోనే పార్టీ అభివృద్ధికి చేసిన కృషికి ఇది దక్కిన ఫలితం అని అభిమానులు, మహిళా కార్యకర్తలు, హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఉద్యమ నేపథ్యం నుంచి ప్రజాస్వామిక రాజకీయాల్లోకి తన సహచరుడు, చేవెళ్ల అసెంబ్లీ కాంగ్రెస్ ఇన్చార్జి పామెన భీంభరత్ తో పాటు ప్రారంభించిన తన రాజకీయ ప్రస్థానం లో ఎల్లవేళలా పార్టీ అభివృద్ధికి, ముఖ్యంగా మహిళా సాధికారత సాధనతో పాటు, పార్టీకి మహిళలకు అనుసంధాన కర్తగా కీలక పాత్ర పోషించి, అందరి మన్ననలు పొందారు. ముఖ్యంగా చాలా కాలంగా నిస్తేజంగా ఉన్న జిల్లా మహిళా కాంగ్రెస్ ను పునరుద్ధరించి, పార్టీ కార్యక్రమాలలో మహిళా ప్రాధాన్యత పెంచడంలో శ్రీజ్యోతి భీం భరత్ చేసిన కృషి మరువలేనిదని ప్రజల అభిప్రాయం. ముఖ్యంగా ఎంతో కాలంగా పెండింగ్ లో ఉన్న గ్రామీణ స్థాయి, మండల స్థాయి, నియోజకవర్గ స్థాయి మహిళా కాంగ్రెస్ కమిటీలను అందరికీ ఆమోదయోగ్యంగా పునరుజ్జీవనం చేసి, పార్టీలో మహిళలకు సముచిత స్థానాన్ని, వారికి పార్టీ కార్యక్రమాల్లో భాగ స్వామ్యాన్ని కల్పించడంలో శ్రీజ్యోతి భీం భరత్ చేసిన కృషికి జిల్లా అధ్యక్షురాలు పదవి వన్నె తెచ్చింది అనేది జిల్లా మహిళా నాయకులు, నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల ఏకాభిప్రాయం. నేడు శుక్రవారం 9వ తేదీ ఉదయం గం.11:30 లకు నాంపల్లిలోని గాంధీ భవన్ లో ఆల్ ఇండియా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆల్కలాంబ ఆదేశాల మేరకు తెలంగాణ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతరావు చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకుంటారు.

# భువనగిరి చెరువులోకి నీటిని తీసుకు వస్తున్నామని చెప్పడం సిగ్గుచేటు: సుబ్బురు బీరు మల్లయ్య

### కాళేశ్వరం ప్రాజెక్టు దండగ అని నేడు ప్రాజెక్టు కెనాల్ ద్వారా నీటిని విడుదల చేయడం హాస్యాస్పదం-జనగం పాండు




యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ప్రెస్ సమావేశం నిర్వహించిన బిఆర్ఎస్ జిల్లా నాయకులు, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ అమరేందర్ గౌడ్ జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు కొలుపుల అమరేందర్, మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, పట్టణ పార్టీ అధ్యక్షులు ఎ.వి కిరణ్, మాజీ జెడ్పిటిసి సుబ్బారు బీరు మల్లయ్య మాట్లాడుతూ.. నిన్న తుర్కపల్లి మండలం పల్లెపహాడ్ వద్ద గత కెసిఆర్ గారి ప్రభుత్వ హాయంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు కెనాల్ వద్దకు వెళ్లి నీటిని విడుదల చేస్తూ భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ రెడ్డి మేమే పనులు పూర్తి చేసి భువనగిరి చెరువులోకి నీటిని తీసుకు వస్తున్నామని చెప్పడం సిగ్గుచేటు అని కాళేశ్వరం ప్రాజెక్టు దండగ ప్రాజెక్టు అని అబద్ధపు మాయ మాటలు చెప్పి గద్దె నెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు అదే కాళేశ్వరం ప్రాజెక్ట్ కెనాల్ ద్వారా నీటిని విడుదల చేయడం హాస్యాస్పదం అని తెలిపారు,ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకాల శ్రీనివాస్ ,అబ్బగాని వెంకట్ గౌడ్, సందెల సుధాకర్, రచ్చ శ్రీనివాస్ రెడ్డి, కస్తూరి పాండు, కంచి మల్లయ్య, సింగిరెడ్డి నర్సిరెడ్డి ఇట్టబోయిన గోపాల్, తాడెం రాజశేఖర్, యండి ఇక్బల్ ,చౌదరి యండి ఖాజం పెంట నితీష్ బాతుక అశోక్ నాగులు నాగారం సూరజ్ తదితరులు పాల్గొన్నారు



## 19న జరిగే తెలుగు సాహితి జాతీయ వార్షికోత్సవాలను జయప్రదం చేయండి

### జాతీయ ఉత్తమ అవార్డు గ్రహీత ఆర్ బి రాములు

సంస్థాన్ నారాయణపూర్ జనవరి 9:( వార్త మిర్రర్) : గ్రామీణ ప్రాంత కళాకారులను ప్రోత్సహిస్తూ తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ కర్ణాటక తమిళనాడు పలు రాష్ట్రాలలో కళాకారులను చైతన్యపరుస్తూ మట్టిలో మాణిక్యాన్ని వెలుగులోకి తీసుకొచ్చే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న తెలుగు సంస్కృతి సాహితీ సేవా ట్రస్ట్ ఆంధ్ర ప్రదేశ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ వార్షికోత్సవంలో సందర్భంగా విజయవాడలో జరుగుతున్నట్లు సీనియర్ జర్నలిస్టు జాతీయ ఉత్తమ అవార్డు గ్రహీత ఆర్ బి రాములు తెలిపారు. కళా రంగం కళాకల కోసం కాదు ప్రజల కోసం వారికి కష్టనష్టాలు తెలియపరిచేది కళాకారుడు ఆనందానికి రూతలూగించేటువంటి వ్యక్తి కళాకారుడు కళాకారుడు తన వ్యక్తిగత ప్రయోజనాల కోసం కానీ ప్రజల కోసం అనునిత్యం ప్రజల మధ్యలో ఉంటూ తమ ఆటపాటలతో తమ కళా ప్రదర్శనలతో అన్ని రంగాల ప్రజలను చేరదీసేటువంటి వ్యక్తి కళాకారుడు ప్రశ్నించాలన్న పాటతోని తన కళాబృందాలతోటి ఎంతోమంది గాయకులు ఎంతోమంది కళాకారులు వారిచ్చేటువంటి ప్రదర్శనకు లక్షలాది మందిని ఆకట్టుకుంటారు సింధు యక్షగానం కూచిపూడి డప్పుల దరువులు కిన్నెర ఇలాంటి కార్యక్రమాలు ప్రజలకు తెలియపరిచే విధంగా చేసినటువంటి మహా వ్యక్తులకు సహకరించాలని కళాకారుల తరఫున వేడుకుంటున్నామని అన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కళాకారులకు వాళ్ళ కలను గుర్తించి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు నేటి సమాజంలో అంతరించిపోతున్న కళలను గుర్తించుకొని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉన్నది కళాకారులను చిన్నచూపు చూసే ప్రతి ఒక్కరికి సరైన పందాలు అర్థమయ్యే విధంగా చెప్పాలి అప్పుడు కళాకారుని ప్రాముఖ్యత పెరుగుతుంది సమ సమాజ నిర్మాణం కోసం అడుగులు వేస్తున్న తెలుగు సంస్కృతి సాహితి బుక్ ఆఫ్ రికార్డ్ ఆంధ్ర ప్రదేశ్ గౌరీ శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించేఈ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ తెలంగాణ ప్రజాప్రతినిధులు స్వచ్ఛంద సేవ సంస్థ అధినేతలు పాల్గొంటున్న సందర్భంగా ప్రతి ఒక్కరు సహకరించి విజయవంతం చేయాలని కోరుతున్నాం



## బౌద్ధ నగర్ డివిజన్లో పర్యటించిన నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి

సికింద్రాబాద్, వార్తా మిర్రర్ జనవరి 9 ....సికింద్రాబాద్ నియోజకవర్గం బౌద్ధ నగర్ డివిజన్ నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ పర్యటించారు. సికింద్రాబాద్ నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆదం. సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి,డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, జిహెచ్ఎంసి లోని వివిధ శాఖల అధికారులు పాల్గొని డివిజన్ లో ఉన్న సమస్యలను స్థానికుల నుండి తెలుసుకొని వాటిని వెంటనే పరిష్కరిస్తామని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన సాగిస్తుందని మేయర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ వైస్ ప్రెసిడెంట్ ఆదం. సృజన్ కుమార్, స్థానిక కార్పొరేటర్ కంది శైలజ, డివిజన్ ప్రెసిడెంట్ అనిల్, బ్రహ్మాజీ, అమర్నాథ్ గౌడ్, రాజు సాగర్, అభిషేక్, కిషోర్, రవి కుమార్, చక్రధర్, వైదుద్దీన్, చలం, షకిల్ ఖాన్, బబ్లు, కార్తీక్, తుమ్మరాజు, హలీం, హుస్సేన్, మహేష్ తో పాటు వందలాది మంది కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## సికింద్రాబాద్ క్లాసిక్ గార్డెన్‌లో నేత్రా స్టార్ సంక్రాంతి, పొంగల్ స్పెషల్ మూడవ సీజన్ ప్రారంభించిన నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 9 సికింద్రాబాద్ క్లాసిక్ గార్డెన్‌లో నిర్వహించిన నేత్రా స్టార్ సంక్రాంతి, పొంగల్ స్పెషల్ మూడవ సీజన్‌ను డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ గాంధీ నగర్ బీజేపీ కార్పొరేటర్ పావని వినయ్ కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముఖ్య అతిథులు నేత్రా స్టార్ ఎగ్జిబిషన్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన అనంతరం, ఏర్పాటు చేసిన 72 స్టాల్స్‌ను డిప్యూటీ మేయర్ సందర్శించి వివిధ వస్తువులను పరిశీలించి కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.



## పంచాక్షరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వికలాంగులకు దుప్పట్ల పంపిణీ

సంస్థాన్ నారాయణపూర్ జనవరి 9:( వార్త మిర్రర్) నారాయణపురం మండలపరిధిలో లింగ వారిగూడెంగ్రామంలో పంచాక్షరి ఫౌండేషన్ సమకూర్చిన దుప్పట్లను సివియర్ డిసబిలిటీ వెల్ఫేర్ సొసైటీ యాదాద్రి జిల్లా కోఆర్డినేషన్ లో 10 మంది కండరాల క్షిణిత తీవ్ర వైకల్యం కలిగిన వికలాంగులకు,దాతల చేతుల మీదుగా పంపిణీ దుప్పట్లు చేయడం జరిగింది అనంతరం అన్నదానము పండ్ల పంపిణీ చేయడం జరిగింది సొసైటీ అధ్యక్షులు బాలకృష్ణ కత్తుల మాట్లాడుతూ బాధితుల సమస్యలు వివరిస్తూ ఈరోజు మనకి దుప్పట్లు తెచ్చారని వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు దాత కారింగు పల్లవి మాట్లాడుతూ 50 మందితో మరొక్క మంచి కార్యక్రమం చేద్దామని ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరించేలాగా ప్రయత్నిస్తానని మాట్లాడారు ముందు ముందు మరికొన్ని కార్యక్రమాలు చేపడతామని తెలిపారు ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు బాలకృష్ణ కత్తుల, పంచాక్షరి ఫౌండేషన్ ప్రతినిధులు యం.మంజుల సంగెపు విజయలక్ష్మి బోడ సునీత చాడ రమ్య తస్లిమ్,కారింగు వీరేందర్, జంపాల స్వామి మరియు లింగస్వామి తండా మహేష్ అధిక సంఖ్యలో వికలాంగులు పాల్గొన్నారు



## నూతన డివిజన్ అధ్యక్షుడికి ఘన సన్మానం చేసిన దేవుడు కుమార్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 9.... సికింద్రాబాద్ మెట్టుగూడ డివిజన్ నూతన అధ్యక్షులుగా నియమితులైన కేశ బోయిన ఆదర్శ్ కుమార్ ను డివిజన్ బిజెపి నాయకులు దేవుడు కుమార్, ఎస్. మహేష్ మాదిగ, అంజన్న, టైలర్ శ్రీను, శ్రీనివాస్ తదితరులు అధ్యక్షునికి పుష్ప గుచ్చాన్ని అందజేసి అభినందనలు తెలిపారు.



## కీ.శే జిట్టా బాలకృష్ణారెడ్డి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి-డాక్టర్ ర్యాకల శ్రీనివాస్‌కు ఆహ్వానం

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : భువనగిరి పట్టణ కేంద్రంలో ఈనెల 12వ తేదీ మలిదశ తెలంగాణ ఉద్యమ మహా నాయకుడు కీ,శే జిట్ట బాలకృష్ణారెడ్డి విగ్రహిష్కరణ కార్యక్రమానికి హాజరుకావాలని, బిఆర్ఎస్ జిల్లా నాయకులు, డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ కు ఆహ్వాన పత్రికను అందించారు, విగ్రహ నిర్వాహ సభ్యులు



## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 9 : జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ అల్లిపూర్ సంఘం యొక్క నూతన క్యాలెండర్ ను గురువారం రోజున సంఘ అధ్యక్షులు యాదవనేని రాజలింగం ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా రాయికల్ తహసీల్దార్ ఖయ్యుమ్, కే డి సి సి బ్యాంక్ మేనేజర్ రాయికల్ మార్కండేయ, రాయికల్ మండల వ్యవసాయ అధికారి ముక్తేశ్వర్ చేతుల మీదుగా నూతన క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగినది. సంఘ ఉప అధ్యక్షుడు బత్తుల మహాదేవయ్య, పాలకవర్గ సభ్యులు, రైతులు, సంఘం యొక్క సిబ్బంది పాల్గొన్నారు.



## దాతృత్వాన్ని చాటుకున్న కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం

కల్వకుర్తి జనవరి 9 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి మున్సిపల్ పరిధిలో 5వ వార్డు తిమ్మరాసిపల్లికి చెందిన చిత్తరి గోపాల్ భార్య మరియు కూతురు నిన్న సాయంత్రం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలిసిన వెంటనే కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం వారి మృత దేహాలకు పూల మాల వేసి నివాళులు అర్పించి,వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, మృతుల దహన సంస్కాలకు ఎడ్మ కిష్టారెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ద్వారా మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం వారి కుటుంబానికి రూ”5000 రూపాయలు ఆర్థిక సహాయ0 అందజేశారు. ఎడ్మ సత్య వెంట ప్రశాంత్ రెడ్డి, సూరి,శ్రీనివాస్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, మోహన్ రెడ్డి,చిత్తరి శ్రీరాము, తదితరులు పాల్గొన్నారు.

# సంఘటితంగా ఉంటేనే సమస్యలకు పరిష్కారం

## పెప్సీ క్యాలెండర్ ఆవిష్కరణలో ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం



సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 9: సంఘటితంగా ఉండటం ద్వారా కుల అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాల ద్వారా ఆయా వర్గాల ఐక్యత ఏర్పడుతుందని చెప్పారు. ఉస్మానియా యూనివర్సిటీ గెస్ట్ హౌస్ లో గురువారం పెరిక కుల ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ సొసైటీ ఆఫ్ ఇండి యా (పెప్సీ) క్యాలెండర్ ను కోదండరాం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సంగని మల్లేశ్వర్ తో కల్సి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులగణన ద్వారా అన్ని వర్గాల నిష్పత్తి స్పష్టతకు వస్తుందని ఆశభావం వ్యక్తం చేసారు. పెరిక కులస్తుల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.కులగణన ద్వారా అన్ని వర్గాలకు ప్రయోజనం కలుగుతుందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కులగణన వ్యవహారం ఆషామాషీ కాదని పెప్సీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ సంగాని మల్లేశ్వర్ అన్నారు. ఎన్నికల ముందు హామీ ఇచ్చినట్టుగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలుకు పూనుకున్నారని అన్నారు. మేమెంత ఉన్నామన్నది మాకు ఇప్పటికీ తెలువక, తమకు దామాషా ప్రకారం రావాల్సిన పదవులు, హక్కులు ఇప్పటికీ లభించలేదన్నారు. ఈ కార్యక్రమంలో పెరిక కుల వసతి గృహం వ్యవస్థపాక సభ్యులు, ఏడ్మా నర్సింగ రావు, పెప్సీ నాయకులు గుమ్మళ్ళ మల్లికార్జున్, రాష్ట్ర కోశాధికారి అప్పని సతీష్ కుమార్, ఉమ్మడి జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అకారాధాకృష్ణ, బేదుద వెంకటయ్య, శ్రీరామ్ వీరయ్య, మేడిశెట్టి శ్రీనివాస్ రావు, బోళ్ల వీర ప్రతాప్, రాందేని చంద్రమౌళి, శ్రీరామ్ సత్యనారాయణ, బండి శ్రీకాంత్, అచ్చ పరమేశ్వర్, బగ్గని జనార్ధన్, ముద్దసాని శ్రీనివాస్ తదితరులు, పెప్సీ,పెరిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

# గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

## సంస్థల చైర్మన్ డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి ప్రిన్సిపల్ ఉజ్జిని మంజుల



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జనవరి 09 : గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ గాంధీ జ్ఞాన్ ప్రతిష్టన్ సంస్థలు రూపొందించబడిన నూతన క్యాలెండర్..2025 ను చౌటుప్పల్ మండల కేంద్ర కార్యాలయంలో సంస్థల చైర్మన్ డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు తో కలిసి సభ్యుల మధ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ మహాత్మా గాంధీ సిద్ధాంతాలను ప్రతి ఒక్కరు తమ యొక్క జీవితంలో అన్వయించుకుంటే సుఖశాంతులతో ఆరోగ్యంగా ఉండవచ్చని అన్నారు. ముఖ్యంగా ప్రజలు సేంద్రియ వ్యవసాయం చేస్తూ భూమిని సంరక్షించుకుంటూ ,ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. క్రిమిసంహారక మందులు, రసాయనాల తో పండించిన పంటలు తినడం వల్ల చిన్న పిల్లలకు సైతం షుగర్, బీపీలు వస్తున్నాయని ,వయసుతో నిమిత్తం లేకుండా కొత్త కొత్త రోగాలు రావడం మనందరం గమనిస్తున్నామని ఇప్పటికైనా ప్రజలంతా మేలుకొని సహజ, ప్రకృతి, గో ఆదారిత వ్యవసాయం చేసుకోవాలని, ప్రకృతిలో దొరికే ఆహార పదార్థాలు తినీ, కొద్దిపాటి వ్యాయామం చేస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ సంతోషంగా ఉండాలని కోరారు.ప్రతి ఇంటిలో కూరగాయలు, పాలకొరకు ఆవులను పెంచుకోవాలని సూచించారు.ముఖ్యంగా జన్యు మార్పిడి చేసిన బాయిలర్ చికెన్ , జెర్సీపాల ప్యాకెట్లు వాడకూడదని హెచ్చరించారు ,ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు మాట్లాడుతూ గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చేస్తున్న కార్యక్రమాలు అభినందనీయమని, ఇకముందు నిర్మాణాత్మకమైన కార్యక్రమాలు చేస్తూ క్షేత్రస్థాయిలో కృషి చేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష ,కార్యదర్శులు వెన్ రెడ్డి సంధ్య రాజు,డాక్టర్ ఉజ్జిని మంజుల, కోశాధికారి పోలోజు శ్రీలత,ఉపాధ్యక్షులు బొబ్బిలి సంధ్య మురళి,రాష్ట్ర ఉపాధ్యక్షులు కేవీబి కృష్ణారావు,ప్రధాన కార్యదర్శి యానాల ప్రభాకర్ రెడ్డి,కోఆర్డినేటర్స్ వై చైతన్య రెడ్డి,వై రాజశేఖర్ రెడ్డి,బి పవన్ సభ్యులు,ఎం నీరజ, ఝాన్సీ రాణి,పి జయ శ్రీ ,బి నీరజ,టి భవాని, నవనీత,సువర్ణ లక్ష్మి, కీర్తన ,పద్మ ,ఐలమ్మ, శోభారాణి ,శాలిని, అనూష, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# డిండి మండల కేంద్రంలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన

## నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్‌రెడ్డితో కలిసి పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్





డిండి(గుండ్లపల్లి) జనవరి 09 వార్త మిర్రర్ : డిండి(గుండ్లపల్లి) మండల కేంద్రంలోని అంగడి బజార్ లో సెంట్రల్ లైటింగ్ తో కూడిన రోడ్డు నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమం అలాగే తహశీల్దార్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి మరియు షాది ముబారక్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం అనంతరం డిండి మండల కేంద్రంలో స్త్రీ నిధి %ఙ% మత్స్య శాఖల ద్వారా సబ్సిడీతో ఏర్పాటు చేసిన సంచార చాపల విక్రయ వాహనం పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి తో కలిసి పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దుకుంటూ ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందన్నారు. తాను శాసన సభ్యునిగా గెలిచిన అనతి కాలంలోనే దేవరకొండ నియోజకవర్గంలో పాటు గుండ్లపల్లి మండలాన్ని ఎంపి రఘువీర్ రెడ్డి జిల్లా మంత్రుల సహకారంతో అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు తాను శాయశక్తుల కృషి చేస్తున్నానని అన్నారు.నల్గొండ ఎంపీ శ్రీ కుందూరు రఘువీర్ రెడ్డి జిల్లా మంత్రుల సహకారంతో డిండి ఎత్తిపోతల పథకానికి పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన ఏదుల రిజర్వాయి నుంచి నీటిని డిండికి తీసుకోవడానికి మంత్రి వర్గం ఆమోదించింది అన్నారు. ఇటీవల కాలంలో గిరిజన తండాలకు మంచినీటి సౌకర్యంతో పాటు గ్రామాలలో సిసి రోడ్లను మంజూరు చేసి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని అన్నారు. అదేవిధంగా అన్ని గ్రామాలలో మౌలిక వసతులను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే జరుగుతుందని అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రభుత్వానికి ప్రజలందరూ అండగా నిలవాలని కోరారు. అనంతరం డిండి మండల కేంద్రంలో స్త్రీ నిధి & మత్స్య శాఖల ద్వారా సబ్సిడీతో ఏర్పాటు చేసిన సంచార చాపల విక్రయ వాహనం నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి తో కలిసి పంపిణీ చేయడం జరిగింది. తదనంతరం తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని,అర్హులైన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. అలాగే మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల నమూనా పనులను శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు,డిండి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్లవెల్లి రాజేష్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ బద్దెల శ్రీనివాస్ యాదవ్, పిఏసిఎస్ చైర్మన్ తూమ్ నాగార్జున రెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్,నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ,పీడీ శేఖర్ రెడ్డి, మత్స్య శాఖ అధికారి చారితా డీఈ తహసీల్దార్, ఎంపిడిఓ,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు గడ్డమిది సాయి ఉపాధ్యక్షులు వెన్నెల, ప్రధాన కార్యదర్శి మీసాల రజినీకాంత్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రేఖ్యా నాయక్, వెంరెడ్డి వెంకట్ రెడ్డి, తూమ్ బుచ్చి రెడ్డి, బొల్లె శైలేష్,తూమ్ సుమిత్ రెడ్డి, శశిదర్ రెడ్డి, దొంతినేని నాగేశ్వర్ రావు, మాజీ సర్పంచ్ లక్ష్మి,పెర్వల జంగారెడ్డి, గుర్రం రాములు, బాధమోని శ్రీనివాస్ గౌడ్, వంకశ్వరం వెంకటయ్య, మీసాల రామ చంద్రయ్య, పొలం లక్ష్మణ్, పోలా వెంకటేష్, యాసని హన్మంత్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, జంగా గిరీష్, మహ్మద్ అలీ, గోపాల్, జంతుక వెంకటయ్య, నల్లవెల్లి దామోదర్ రెడ్డి, బొడ్డుపల్లి లక్ష్మయ్య, గోపాల్ రావు, భగవంత రావు, యాదగిరి రావు, ఆనంద్ రెడ్డి,మైనార్టీ నాయకులు రహీమ్, ఉమర్, ఖాదర్, కయ్యుమ్, షబ్బీర్, రాత్లావత్ ధర్మ నాయక్,గోపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# గోమాతను జాతీయ ప్రాణిగా ప్రకటించాలి





వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జనవరి 09 : శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయం నుండి బాలకృష్ణ గురుస్వామి గోరక్షణ మహా పాదయాత్ర శ్రీశ్రీశ్రీ విద్యా శంకర భారతి మహాస్వామి, పుష్పగిరి పీఠాధిపతి వారి కరకమలములచే జెండా ఊపి ప్రారంభించారు.

ఈ సందర్భంగా బాలకృష్ణ గురుస్వామి మాట్లాడుతూ..గోమాతను జాతీయ ప్రాణిగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.గోమయం, గోవు పాలు,గోవు పెరుగు, నెయ్యి, పంచగవ్యాల విశిష్టతను ఈ సందర్భంగా తెలియజేశారు. పంచగవ్యాలతో అనేక రోగాలను తొలగించుకోవచ్చని, గోమాతను పెంచుకున్న ప్రాంతంలో సుభిక్షత ఏర్పడుతుందని, గోవులో సకల దేవతలు కలిగి ఉంటారని, ముఖ్యంగా గోవు పొదుగులో మహాలక్ష్మి అమ్మవారు కొలువుంటారని గోమాతని వెంటనే జాతీయ ప్రాణిగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ పురపాలక చైర్మన్ వెన్ రెడ్డి రాజు సంధ్యా దంపతులు, దేవాలయ కమిటీ అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్ గురు స్వామి, మోగుదాల రమేష్ గౌడ్ సాహితీ దంపతులు, సుర్వి నర్సింహా గౌడ్, ట్రినిటీ విద్యాలయాల చైర్మన్ కేవీబి కృష్ణారావు, ప్రిన్సిపల్ డాక్టర్ ఉజ్జీని మంజుల, తూర్పాటి శంకర్ గురుస్వామి, చింతల సాయిలు స్వామి, అంతటి రాము గౌడ్ స్వామి, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, రమేష్ గౌడ్, డాక్టర్ అనిల్ స్వామి, పల్సం రాజేష్ గౌడ్, చౌటుప్పల వివిధ పార్టీల నాయకులు కంచరకుంట్ల గోవర్ధన్ రెడ్డి, దూడల బిక్షం గౌడ్, బిక్షమాచారి, ఉడువు వెంకటేశం గౌడ్, ఉడుగు యాదయ్య గౌడ్, భాగ్యనగరం నుండి మరియు చౌటుప్పల్ ప్రాంతం నుండి ప్రముఖ గో సేవకులు, గోభక్తులు, వివిధ సంఘాల నాయకులు, హిందూ బంధువులు, గాంధీ గ్లోబల్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## వనస్థలిపురంలోని తన ఇంటికి వచ్చిన మంత్రి పొంగులేటిని సన్మానించిన మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ విద్యాధర్

ఎల్బీనగర్ జనవరి 9: వనస్థలిపురం డివిజన్ పరిధిలోని వాసవి గేటెడ్ విల్లాలో నివాసముంటున్న రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ టి.విద్యాధర్ ఇంటికి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వచ్చి వారి కుటుంబ సభ్యులతో కొద్దిసేపు గడిపారు.తన నివాసానికి వచ్చిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని విద్యాధర్ కుటుంబ సభ్యుల తో పాటు వాసవి సొసైటీ సభ్యులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అభిమానులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం శాలువాతో ఘనంగా సత్కరించారు.



## సూర్య సేన దినపత్రిక నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన బత్తుల విప్లవ్‌కుమార్

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జనవరి 09 : 2025 నూతన సంవత్సర సూర్య సేన దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించిన చౌటుప్పల్ మున్సిపల్ నాయకులు బత్తుల విప్లవ్ కుమార్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..నిజాన్ని ప్రజలకు ,ప్రభుత్వానికి, అధికారులకు మధ్య వారధిగా ఉండి నిష్పక్షపాతంగా వార్తలు తమ పత్రిక ద్వారా తెలియజేస్తున్న సూర్య సేన దినపత్రిక యాజమాన్యానికి, చౌటుప్పల్ సూర్య సేన దినపత్రిక పాత్రికేయులు ఎర్రసాని సతీష్ యాదవ్ కి ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.మునుముందు వారు ఇలాంటి వార్తలని ప్రచురించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు. ఈ నూతన సంవత్సరం చౌటుప్పల్ మున్సిపాలిటీ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆ భగవంతుడిని కాంక్షిస్తూ మున్సిపాలిటీ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షల తో పాటు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సూర్య సేన దినపత్రిక చౌటుప్పల్ మండల, మున్సిపాలిటీ పాత్రికేయులు ఎరసాని సతీష్ యాదవ్ బత్తుల విప్లవ్ కుమార్ ని శాలువతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సందగల్ల సతీష్ గౌడ్, యువజన కాంగ్రెస్ చౌటుప్పల్ నాయకులు తొర్పునూరి రవి గౌడ్, షాది ఖానా చైర్మన్ ఎస్కే కరీం, ఊదరి శ్యామ్, ఉష్కా గుల శ్రీనివాస్, ఎండి ఎజాస్, చాంద్ పాషా, ఎరుకల సాయి, మలిగ మల్లేశం, మైలారం రాఘవేంద్ర, మైలారం రఘు, చెవగొని మహేష్, కానుగు శేఖర్, పూదరి శంకర్ ఎలక రాజు మల్లేష్, నాగిళ్ల రామచంద్రం, ఊదరి లోకేష్, ఊదరి యాదయ్య పాల్గొన్నారు.



## స.హ. చట్టం రక్షణ సమితి క్యాలెండర్ ఆవిష్కరించిన ఎంపీ, ఎమ్మెల్యే

డిండి జనవరి 09 వార్త మిర్రర్ :దేవరకొండ నియోజకవర్గం డిండి మండల కేంద్రంలో గురువారం నాడు దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్, నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి లు సమాచార హక్కు చట్టం రక్షణ సమితి నూతన క్యాలెండర్ ను సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం యొక్క ప్రాథమిక లక్ష్యం పౌరులకు సాధికారత కల్పించడం, ప్రభుత్వ పనిలో పారదర్శకత , జవాబుదారీతనాన్ని ప్రోత్సహించడం, అవినీతిని అరికట్టడం మన ప్రజాస్వామ్యాన్ని నిజమైన అర్థంలో ప్రజల కోసం పనిచేసేలా చేయడం పాలనా సాధనాలపై అవసరమైన నిఘా ఉంచేందుకు పాలించిన వారికి ప్రభుత్వం మరింత జవాబుదారీగా ఉండేలా మెరుగ్గా అమర్చబడి ఉంటుంది. ప్రభుత్వ కార్యకలాపాల గురించి పౌరులకు తెలియజేయడానికి ఈ చట్టం బ్రహ్మాస్త్రం లా ఉంటుందని అని ఆయన అన్నారు. వారితో పాటు కార్యవర్గ సభ్యులు ప్రకాష్, కాంగ్రెస్ నాయకులు రాజేశ్వర్ రెడ్డి తదితరులు ఉన్నారు.



## క్రికెట్ టోర్నమెంట్లోలో భారీ విజయం సాధించిన పద్మశాలి యువసేన

సంస్థాన్ నారాయణపురం జనవరి09,( వార్త మిర్రర్) : సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఎస్ ఎన్ పి ఎల్ -4 లో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్లో పద్మశాలి యువసేన సింగం కృష్ణ ఆధ్వర్యంలో భారీ విజయాన్ని సాధించింది.ఈ మ్యాచ్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన బోయ శ్రీరామ్ కు మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కించుకున్నారు. ఈ అవార్డును కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తా ప్రేమ్చందర్ రెడ్డి చేతులమీదుగా బహుకరించారు.ఈ టోర్నమెంట్ నిర్వాహకులు ముద్దంగుల నరసింహ్మా,ఉప్పల లింగస్వామి,ఉప్పల నాగరాజు,కి పద్మశాలి యువసేన సింగం కృష్ణ ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కొండ నవీన్,రాపర్తి కరుణాకర్ గౌడ్,మందుగుల బాలకృష్ణ,వంగరి రఘు,రాచకొండ రమేష్,పాశం రాములు, గునిగంటి రాజు,గర్దాస్ రాఘవేందర్,దోర్నాల అంజయ్య,కర్నాటి నవీన్,దోర్నాల శివ స్వామి,సంగిశెట్టి నరేష్,సోలాపురం సందీప్,దువ్వ రాఘవేంద్ర,గంజి ప్రవీణ్,గంజి రాజేష్, సముద్రం శీను,ఏలే నరసింహ్మా,క్రీడాకారులు,గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.